ఘనంగా అవతరణ దినోత్సవం

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లో నాయకులు జెండాను ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. అమరవీరులకు నివాళులు అర్పించారు.


నర్సాపూర్: జెండాకు వందనం చేస్తున్న రాజిరెడ్డి, నాయకులు


మనోహరాబాద్(తూప్రాన్): కూచారంలో..


రామాయంపేట(మెదక్): జెండాను ఎగురవేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్


చేగుంట(తూప్రాన్): చేగుంటలో జెండాకు వందనం చేస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి


హవేళిఘణాపూర్(మెదక్): పోలీస్‌స్టేషన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ


పాపన్నపేట(మెదక్): రెవెన్యూ కార్యాలయంలో..


వెల్దుర్తి(తూప్రాన్): తహసీల్దార్ కార్యాలయంలో..


శివ్వంపేట(నర్సాపూర్): జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కమలాద్రి


కౌడిపల్లి(నర్సాపూర్): తహసీల్దార్ కార్యాలయంలో..


నిజాంపేట(మెదక్): పోలీస్‌స్టేషన్‌లో..

క్లుప్తంగా

సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠ


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని గాజిరెడ్డిపల్లి తండాలో సోమవారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు శాలువాకప్పి ఘన స్వాగతం పలికారు. సేవాలాల్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప కల్యాణోత్సవం


బీరప్ప కల్యాణంలో పద్మారెడ్డి, సుభాష్ రెడ్డి

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండలం ఆరెపల్లి గ్రామంలో సోమవారం జరిగిన బీరప్ప కామరతి కల్యాణోత్సవానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఉత్సవంలో పాల్గొన్నారు.పూజలు చేసి, అక్షింతలు వేసి దీవెనలు తీసుకున్నారు. వారి వెంట రైతు సమన్వయ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు తాడెపు సోములు, పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్లు బాలాగౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సుకు అహర్నిషలు కృషి

రామాయంపేట(మెదక్): రైతుల శ్రేయస్సుకు తాము అహర్నిషలు కృషి చేసున్నామని స్థానిక సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం పేర్కొన్నారు. మండలంలో సుతార్‌పల్లి గ్రామానికి చెందిన రైతు రాగి యాదగిరికి సంఘం నుంచి రుణానికి సంబంధించి మంజూరైన రూ.9 లక్షల చెక్కును సోమవారం అందజేశారు. రైతు నేస్తం పథకం కింద ఈ రుణం మంజూరైందని, కనీసం మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. సంఘం సీఈవో నర్సింలు, డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు కొండల్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

బాధిత కుటుంబానికి చేయూత


చెక్కును అందచేస్తున్న కిరణ్‌కిషోర్

కౌడిపల్లి(నర్సాపూర్): బాధిత కుటుంబానికి 108స్టేట్ హెచ్‌ఆర్ హెడ్ కిరణ్‌కిషోర్ రూ.5 లక్షల చెక్కును సోమవారం హైదరాబాద్‌లో అందచేశారు. మండలంలోని మహమ్మద్‌నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ జిల్లాలో 108పైలెట్‌గా విధులు నిర్వహిస్తూ మార్చిలో గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఈఎంఆర్‌ఐ గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ సంస్థ తరఫున 108హెచ్‌ఆర్‌హెడ్ కిరణ్‌కిషోర్ మృతుడి భార్యకు రూ.5లక్షల చెక్కును అందచేశారు.

ఘనంగా పునఃప్రతిష్ఠ వేడుకలు

మనోహరాబాద్(తూప్రాన్): మండల పరిధి రంగాయపల్లిలో మూడురోజులుగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. విగ్రహానికి జలాదివాసం, పుష్పాదివాసం, హోమాలు చేశారు. అనంతరం వేదపండితులు రాముశర్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, అంక్షారెడ్డి, పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.

సబ్సిడీపై విత్తనాల పంపిణీ


పీఏసీఎస్‌లో ఉన్న విత్తనాలు

శివ్వంపేట(నర్సాపూర్): సబ్సిడీపై వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ లావణ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సీఈఓ మధు అన్నారు. పీఏసీఎస్ కార్యాలయంలో కేఎన్‌ఎం 1638 రకం 10 కిలోల బస్తా రూ.455, 25 కిలో బస్తా రూ.1075 జేజీఎల్ 27356 రకం 25 కిలో బస్తా రూ.1137 అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ అందజేసి విత్తనాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు యాదగౌడ్, పెంటగౌడ్, బిక్షపతిరెడ్డి, బలవంతరెడ్డి, వీరాస్వామి ఉన్నారు.

నక్షబాట పునరుద్ధరణ

కబ్జా కట్టడాల కూల్చివేత

శివ్వంపేట(నర్సాపూర్): పురాతన నక్షబాట కబ్జా కావడంతో సోమవారం రెవెన్యూ సిబ్బంది సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. మండల పరిధి కొంతన్‌పల్లి గ్రామ పంచాయతీలో పలు వ్యవసాయ పొలాలకు, కరీంకుంటకు సంబంధించిన నక్షబాటను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బందికి రైతులు పలుమార్లు పిర్యాదు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో సోమవారం తహసీల్దార్ కమలాద్రి, ఆర్‌ఐ కిషన్, సర్వేయర్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో సర్వే చేసి నక్షబాట హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. కొంతన్‌పల్లి గ్రామ పరిధిలో వృందా వెంచర్ నిర్వాహకులతో పాటు పలువురు నక్షబాటను కబ్జా చేశారు. సుమారు రెండున్నర ఎకరాల భూమిని అక్రమించారని సర్వే చేసి 20 ఫీట్ల రోడ్డుతో హద్దులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అక్రమంగా నిర్మించిన రోడ్డు, ప్రహరీని తొలగించినట్లు చెప్పారు. ఈ వెంచర్ నిర్వాహకులు అసైన్డ్ భూమిలో నిర్మించిన గేటు కూడా తీసేసినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములు, నక్షబాటలు అక్రమించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నక్షబాట పునరుద్ధడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.


నక్షబాటను సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది


నక్షబాటలో నిర్మించిన ప్రహరీని కూల్చివేస్తున్న జేసీబీ

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

శివ్వంపేట(నర్సాపూర్): నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఎస్‌ఐ మధుకర్‌రెడ్డి హెచ్చరించారు. శివ్వంపేటలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం వారు తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణదారులు లైసెన్స్ కలిగి ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి లావణ్య, ఎస్‌ఐ మధుకర్‌రెడ్డి

శాంతి భద్రతలకు సహకరించాలి


పెద్దశంకరంపేట(మెదక్): మాట్లాడుతున్న సీఐ రేణుకారెడ్డి

అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. బక్రీద్, ఇతర పండుగల సందర్భంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు. గోవధ జరగకుండా సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు సంగన్న, చంద్రమోహన్, హెడ్ కానిస్టేబుల్ గాలయ్య, నాయకులు మధు, నారాగౌడ్, ఆర్‌ఎన్. సంతోష్, సుభాష్‌గౌడ్, సలీం, వసీం, ముల్తానీ, రాజేశ్వర‌రావు, హమీద్, గోవింద్‌రావు పాల్గొన్నారు.

స్నేహభావంతో జరుపుకోవాలి

అల్లాదుర్గం(మెదక్): కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్నేహభావంతో పండుగలు జరుపుకోవాలని ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బల్‌రాం,దుర్గారెడ్డి, శ్రీశైలం జలీల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జీలుగు కోసం పడిగాపులు


రైతువేదికలో జీలుగు కోసం వేచిచూస్తున్న రైతులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): జీలుగు విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాశారు. సోమవారం మండలానికి 130బస్తాల జీలుగు విత్తనాలు రావడంతో ఏఓ రాజశేఖర్‌గౌడ్, ఏఈఓలు కృష్ణవేణి, అనిత రైతులకు టోకెన్లు ఇచ్చి జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. విత్తనాల కోసం ఎక్కువ మంది రెతులు తరలిరావడంతో గంటలకొద్ది వేచిచూస్తూ ఇబ్బందులు పడ్డారు.

మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ


రేషన్ బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహమ్మద్‌నగర్‌గేట్ తండాలో సోమవారం రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన బియ్యాన్ని అందజేశారు. మండలంలో 24 రేషన్ దుకాణాలు ఉండగా రెండు దుకాణాలలో బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఆన్‌లైన్ నమోదు కాకపోవడంతో మిగత దుకాణాలలో బియ్యం పంపిణీ ప్రారంభం కాలేదు. మండలంలోని వివిధ గ్రామాలకు నెలలకు సంబంధించి బియ్యం సరఫరా కాగా మిగతా బియ్యం త్వరలోనే పంపిణీ కానున్నాయని అధికారులు తెలిపారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

నర్సాపూర్: సీఎం సహాయనిధి పేదలకు వరమని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన మాణిక్యానికి మంజూరైన రూ.6 లక్షల ఎల్‌ఓసీని అందజేశారు. పూర్తి స్థాయిలో వైద్యం పొందడానికి ఎల్‌ఓసీ మంజూరు చేయించినట్లు రాజిరెడ్డి చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

గోవుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

రామాయంపేట(మెదక్): గోవులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ హెచ్చరించారు. బక్రీద్‌ను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం రామాయంపేటలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేటలో కూడా ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎవరు చట్టాన్ని అతిక్రమించవద్దని తెలిపారు. బక్రీద్‌ను చట్ట పరిధిలో జరుపుకోవాలని, తమకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ బాలరాజు, పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు, మతపెద్దలు పాల్గొన్నారు

భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులు భూసార పరీక్షలు చేయించి అవసరం మేరకు ఎరువులు వాడాలని శాస్త్రవేత్తలు సూచించారు. మండలంలోని వెల్మకన్నలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వానాకాలం పంటలసాగు, యాజమాన్య పద్ధతులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తునికి కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్, ఎన్‌బీపీజీఆర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రసన్న, ఐసీఏఆర్ శాస్త్రవేత్త డాక్టర్ పాపారావ్ మాట్లాడారు. పంటలసాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని సూచించారు. విత్తనాలు కొనేముందు అప్రమత్తంగా ఉండాలని, విత్తనశుద్ధి తప్పని సరిగా చేయాలని చెప్పారు. డ్రోన్‌లతో ఎరువులు, రసాయనాలు స్ప్రే చేయడం వల్ల సమయం, ఖర్చు తగ్గుతుందని సూచించారు. వరిలో అధిక దిగుబడులు ఇచ్చే సన్నరకం విత్తనాలు కేఎస్‌ఎం 1638, ఆర్‌ఎన్‌ఆర్15048, బీపీటీ 5904, దొడ్డురకాలు జేజీఎల్ 24423, ఆర్‌ఎన్‌ఆర్ 28361, ఎన్‌ఎం 118రకాలు సాగు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ స్వప్న, ఏఈఓ సాహితి, మాజీ సర్పంచ్ రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో నార్సింగి జెడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి జెడ్పీ పాఠశాలలో 2001-02 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు రాజిరెడ్డి, విశ్వనాథం, సిద్ధిరామ్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సుధాకర్, నర్సయ్యను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు యాదగిరి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రమైన పాపన్నపేటలో సోమవారం ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడులు తెరిచిన రోజు ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. హెచ్‌ఎంలు మండల వనరుల కార్యాలయం నుంచి పాఠ్యపుస్తకాలు తీసుకు వెళ్ళాలని తెలిపారు. కార్యక్రమంలో పాపన్నపేట హెచ్‌ఎం మహేశ్వర్, టీచర్ మంగ నర్సింహులు, నవాజ్ రెడ్డి పాల్గొన్నారు.


పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి


పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏఓ

పచ్చిరొట్టతో ప్రయోజనాలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): పచ్చిరొట్ట సాగుతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఏఓ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. సోమవారం రైతువేదికలో పచ్చిరొట్ట జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట సాగు వల్ల కలుపు మొక్కలను నియంత్రిస్తుందని చెప్పారు. నేలలో నత్రజనిని పెంచుతుందని, భూమి సారవంతం అవుతుందని చెప్పారు.